www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
గురువారం 23 ఫిబ్రవరి 2023
1

మూగ జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-కౌటాల



మూగ జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు పశు వైద్య అధికారి శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని ముత్తంపేట్ గ్రామంలో బుధవారం గొర్రెలు, మేకలకు సర్పంచ్ ఆదే శ్రీనివాస్ కలిసి నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు మండలంలోని అన్ని గ్రామాలలో వచ్చె నెల ఒకటో తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూగ జీవాలకు ఎలాంటి వ్యాధులు వచ్చిన తనకు సమాచారం అందిస్తే నేరుగా రైతుల ఇంటికి వెళ్లి పశువులకు గొర్రెలు, మేకలకు ఉచితంగానే వైద్యం అందిస్తామని తెలిపారు. వారి వెంట వైద్య సిబ్బంది, సందీప్, రాజన్న, స్రవంతి ఉన్నారు.

క్రీడాకారులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-తాండూర్

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి పాఠాలను నేర్పిస్తుందని, క్రీడాకారులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తాండూర్ సీఐ జగదీష్ కుమార్ తెలిపారు. బుధవారం తాండూర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మనీ స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోవటములను పరిగణలోనికి తీసుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలని సూచించారు. యువత లక్ష్య చేదనలో వెనుకడుగు వేయరాదని, నిరంతరం కృషి చేయాలన్నారు. యువత తమ పరిధిలోని అవకాశాలను గుర్తించడంలో విఫలమవుతున్నారని తెలిపారు. యువకులు ఎంచుకున్న లక్ష్యాల దిశగా తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్ తాండూర్ ఎస్సై సమ్మయ్య, విద్యా భారతి, విద్యాసంస్థల కరస్పాండెంట్ శరత్‌రావు, నాయకులు తన్నీరు బుచ్చయ్య శేషగిరి, లయన్ చందు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలివెళ్లిన పశుమిత్రాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

న్యాయమైన డిమాండ్ల సాధనకు బుధవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన మహాధర్నాకు జిల్లా కేంద్రం పశుమిత్రులు వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భారతి ఇందు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పశుమిత్రలుగా 2017 నుండి పనిచేస్తున్నామని తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మూగజీవులకు వైద్య సేవలు అందిస్తున్న పశువు మిత్రులకు వేతనాన్ని నిర్ణయించి ప్రభుత్వం ఇవ్వకుండా పశువులకు వైద్యం చేయమని చెప్పడం సిగ్గుచేటన్నారు. కనీస వేతనాలు రూ.26000 నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మహా ధర్నాకు బయలుదేరుతున్న పశుమిత్రలకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లోకేష్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, మమత, మారు బాయి, శ్రీలత పాల్గొన్నారు.

వీగిపోయిన పీఏసీఎస్ చైర్మన్ అవిశ్వాసం

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని నెల్కి వెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ లింగన్నపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్మన్ పదవిపై కన్నేసి పదవి పొందాలని ఆశించిన సభ్యుడి ఆశలు అడియాసయ్యాయి. అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు తగిన సభ్యుల సంఖ్య లేకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీలు కాదని అధికారులు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే చక్రం తిప్పి పంతం నెగ్గించుకున్నట్లు అయింది. అవిశ్వాస తీర్మానంపై సరైన అవగాహన లేకనే అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సహకార సంఘం చట్టం ప్రకారం మెజారిటీ సభ్యులలో ఒకటి బై మూడు వంతు సభ్యులు ఉంటేనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలి. కానీ కేవలం ఏడు మంది సభ్యులు ఉండడంతో అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అవకాశం లేకుండా పోయింది. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ కాసనగొట్టు లింగన్న మాట్లాడుతూ కేవలం రూ.30 లక్షల మూలధనంతో ఉన్న సహకార సంఘాన్ని తన కృషితో సుమారు రూ.మూడు కోట్ల వరకు అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. కొంతమంది కావాలని తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సహకార సంఘం అభివృద్ధికి రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని ఆయన తెలిపారు.

భూములను కెటాయించండి

నవతెలంగాణ-జైపూర్

మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసేందుకు సంబందించి స్థలలను కేటాయించాలని ఆర్డీఓ వేణు ఆదేశించారు. నాగాపూర్-విజయవాడ మధ్య నిర్మించనున్న జాతీయ రహదారిలో నష్టపోతున్న భూములకు సంబంధించిన అవార్డు ఎంక్వైరీ పరిశీలించేందుకు బుధవారం మండల కేంద్రాన్ని సంధర్శించారు. ఈ సంధర్బంగా మద్దులపల్లిలో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణం, జైపూర్, మిట్టపల్లిలో ఏర్పాటు చేయాల్సిన బృహత్ పల్లె ప్రకృతి వనం కోసం ప్రభుత్వ పరంగా కెటాయించాలని సూచించారు. భూముల కెటాయింపుకుల విషయమై స్థానికంగా ఉన్నటువంటి ఇబ్బందులు, నిల్వ ఉన్న ప్రభుత్వ భూముల స్థితిగతులను అడిగి తెల్సుకున్నారు. అదేవిధంగా రసూల్‌పల్లి మీదుగా నిర్మించ తలపెట్టిన జాతీయ రహదారిలో నష్టపోతున్న భూములు వాటికి సంబంధించి రెవెన్యూ రికార్డుల పరిశీలన తీరును అడిగి తెల్సుకున్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ మోహన్ రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణ ఉన్నారు.

ఘనంగా లార్డ్ బెడేస్ పావెల్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు లార్డ్ బెడెస్ పావెల్ జన్మదిన వేడుకలు సింగరేణి ఉన్నత పాఠశాల సీసీసీ నస్పూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్ త్యాగరాజు పాల్గొని స్కౌట్ అండ్ గైడ్స్ గౌరవ వందనాన్ని స్వీకరించి, సర్వమత ప్రార్థన చేసిన తరువాత స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ లార్డ్ బెడెస్ పావెల్ సేవలను కొనియాడారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ, సేవా భావాన్ని పెంపొందించుకోవాలని, దేశభక్తిని అలవర్చుకొని, దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. అలాగే ఈ రోజును ప్రపంచ ఆలోచన దినోత్సవంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా కొంతమంది గైడ్స్‌కి యూనిఫామ్‌లను అందజేశారు. గవర్నర్ అవార్డుకు ఎంపికైన స్కౌట్ అండ్ గైడ్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్, కరస్పాండెంట్ ఏ రాజేశ్వర్, సింగరేణి ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ మూర్తి, లక్ష్మయ్య, గైడ్ కెప్టెన్, పీఈటీ హేమ, స్కౌట్స్ మాస్టర్ సాజిద్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ బుధవారం మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొట్ల మల్లేష్, గోపతి సత్తయ్యలు మాట్లాడుతూ జిల్లాలో చాలామంది జర్నలిస్టులు పేదరికంలో సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లలో గత 15 సంవత్సరాలుగా ఇండ్ల స్థలాలు మంజూరు చేయలేదని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు, అడ్వర్టైజ్ మెంట్స్ పెంచాలన్నారు. జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాస్‌లు పునరుద్ధరించాలని కోరారు. బస్ పాస్, రైల్వే పాస్‌లపై వంద శాతం రాయితీ కల్పించాలన్నారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు సైతం ఆర్టీసీ బస్ రాయితీ వర్తింపజేయాలని, అదే విధంగా జర్నలిస్టులకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులందరికి "జర్నలిస్టుబంధు" పథకం ప్రవేశ పెట్టి ఆదుకోవాలని కోరారు. అదే విధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర కౌన్సిల్ సభ్యుడు కామెర వెంకటస్వామి, సభ్యులు సంతోష్, రాజబాబు, గొర్రె లక్ష్మణ్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల కోసమే సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-బోథ్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుస్తూ పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం బోథ్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం ఆవరణలో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ కార్యక్రమాలలో మంత్రి మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు రూ.10.50 కోట్లతో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి శంఖు స్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలకు రవాణా సౌకర్యం కొరకు రోడ్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా, తాగునీరు, రైతులకు సాగు నీరు, పంట పెట్టుబడి సహాయం, రైతు భీమా వంటి పథకాల ద్వారా ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం సేవలందిస్తున్నదని వివరించారు. రూ.850 కోట్ల రూపాయలతో కుప్టి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు ఇప్పటికే అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించి, వారి అభ్యున్నతికి చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ రూ.43.50 కోట్లతో బోథ్ నియోజకవర్గంలో రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రూ.20 కోట్లతో సీసీ రోడ్లు, రూ.13.50 కోట్లతో అడెల్లి రోడ్డు, రూ.6.45 కోట్లతో దన్నూరు రోడ్డు, రూ.53 కోట్లతో ఆదిలాబాద్ నుండి గుబిడి వరకు రోడ్డు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మారుమూల గుట్ట ప్రాంతంలో ఉన్న రత్నపూర్ గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. పవిత్ర గోదావరి నీటిని ఇంటింటికి మిషన్ భగీరథ కార్యక్రమం కింద స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి సందర్శించి, కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్, ఎమ్మెల్యేలు రేఖ నాయక్, విఠల్‌రెడ్డి, ఐడీసీ చైర్మెన్ ఎస్.వేణుగోపాలచారి, తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ అజయ్ కుమార్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ చైర్మెన్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్థానిక వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏజెన్సీలో దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లివ్వాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఏజెన్సీలో దళితులకు డబుల్ బెడ్ ఇండ్లు ఇవ్వాలని దళిత సంఘాల జేఏసీ జిల్లా నాయకులు లింగంపల్లి చంద్రయ్య, మహేందర్ దుర్గే, కాంతారావు దుర్గే, బిరుదుల లాజర్, దూట రాజేశ్వర్, అరికల అశోక్, కొత్తపల్లి మహేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులకు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇంత వరకు ఒకే వర్గానికి పక్కా గృహాలు ఇవ్వడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. మళ్లీ దళితులను మభ్యపెట్టి అధికారంలోనికి రావడానికి ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఉట్నూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఎస్సీలకు ఇవ్వకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనను ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ నాయకులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఖానాపూర్

మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాలేపు భూమేష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు శ్యామ్ నాయక్ వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట ఖానాపూర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ వర్థంతి

నవతెలంగాణ-ఖానాపూర్



పట్టణంలో ఎండీసీ, ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఓ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యాం నాయక్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుడుగా తొలి విద్య మంత్రిగా ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, వైస్ చైర్మెన్ ఎండీసీ అధ్యక్షులు అబ్దుల్ ఖలీల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, ముస్లిం జేఏసీ అధ్యక్షులు షబ్బీర్ పాషా, కోఆప్షన్ సభ్యులు మెయిన్, రాజగంగన్న, డీఆర్‌బీఎస్ డైరెక్టర్ ప్రదీప్, ఎస్ఐఆర్ శంకర్, పానుగంటి రాజేందర్, మైనార్టీ నాయకులు షర్ఫిల్, నసీర్ అహ్మద్, ఇర్ఫాన్ దానిష్, శౌకత్ పాషా, యూనిస్, అఫ్సర్ ఖాన్, డీఎన్ వర్మ ఉన్నారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని పెద్దపేట గ్రామంలో మిషన్ భగీరథ నీటి ట్యాంక్ నిండిపోయి గంటల తరబడి నీరు వృధాగా పోతున్న పట్టించుకున్న వారే లేరు. వాటర్ ట్యాంక్ నిండిపోయి రోడ్లపైకి నీళ్ల రావడంతో రోడ్డు మొత్తం చెరువును తలపించింది. అటుగా వస్తున్న గ్రామస్తులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోజు ఇదే పరిస్థితి అని నీరు వృధాగా పోతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నిందితున్ని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తీసుకువచ్చి అమ్ముతున్నారనే సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం రామగుండం సీపీ టాస్క్ ఫోర్స్ సీఐ అశోక్, ఎస్సై మధుసూదన్ సిబ్బందితో కలిసి మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా అతడి వద్ద 218 గ్రాముల గంజాయి దొరికిందని పోలీసులు తెలిపారు. నిందితుడు పొంకల్ గ్రామపంచాయతీకి చెందిన నేతుల నాగరాజుగా గుర్తించిన పోలీసులు, అతని విచారించగా లోతోర్రే గ్రామానికి చెందిన పటేల్‌అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు జన్నారం చుట్టూ పక్కలో వున్నా గ్రామంలలో అమాయకపు ప్రజలకు అమ్ముతానని తెలిపారు అన్నారు. నిందితుని వద్ద గంజాయి, ఒక సెల్ ఫోన్‌ని స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం జన్నారం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. రెండవ నిందితుడు లోతర్ర గ్రామానికి చెందిన పటేల్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్సై తానాజీనాయక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు జె.రాజు, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బెజ్జూర్

ఈ నెల 26వ తేదీన కాగజ్‌నగర్ నుండి హైదరాబాద్‌కు నిర్వహించే మాదిగల సంగ్రామ పాదయాత్రను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ కోంద్ర బ్రహ్మయ్య బుధవారం విలేకరుల సమావేశంలో కోరారు. కాగజ్‌నగర్ నుంచి ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 300 కిలోమీటర్లు పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. ఎస్‌సీ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి ఆ పాదయాత్ర ద్వారా బుద్ధి చెపుతామన్నారు. అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడిచిన ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరడంలేదన్నారు. దీనికి నిరసనగా వచ్చే నెల 15వ తేదీన హైదరాబాద్‌లో అన్ని రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు పెగిడపెల్లి తిరుపతి, ఎంఆర్‌పీఎస్ మండల నాయకుడు అడ్డూరి శ్రీనివాస్, ఆడెపెల్లి వెంకటేశ్, చింతలమానెపెల్లి మండల అధ్యక్షుడు ఇప్ప మహేష్, అధికార ప్రతినిధి వేముర్ల తిరుపతి, దహెగాం మండలాధ్యక్షుడు కోంద్ర ప్రభాకర్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆడ పిల్లలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని షీటీమ్ ఇన్‌చార్జి ఏఎస్సై సునీత అన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీవాడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై సునీత మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే భయపడకుండా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాలు, 1930 నెంబర్ బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, క్యూఆర్ కోడ్, పోక్సో యాక్ట్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులకు గురైన వెంటనే షీటీం నెంబర్ 8712659953 ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్సై లాలొసింగ్ నాయక్, స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధికల్పనాధికారిగా కౌశిక్ వెంకటరమణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా ఉపాధికల్పనాధికారిగా కౌశిక్ వెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పనాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఇన్‌చార్జ్ అధికారిగా నియమించారు. ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల్లో ఉపాధి కల్పనాధికారి కిరణ్ కుమార్ లంచం తీసుకుంటూ పట్టుబడగా ఆయన స్థానంలో కౌశిక్ వెంకట రమణ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం కిరణ్ కుమార్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇన్‌చార్జీగా బాధ్యతలు చేపట్టారు. కాగా కౌశిక్ వెంకటరమణ సీనియర్ కావడంతో ఆయనకు ప్రాధాన్యతను ఇస్తూ బాధ్యతలు అప్పగించారు.



ఈనెల26న పదో తరగతి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీపీవీఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసేందుకు, వారికి పరీక్షల పట్ల భయం పోగొట్టేంటుందుకు ఈనెల 26న నలంద జూనియర్ కళాశాలలో పదో తరగతి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం టాలెంట్ టెస్ట్ సంబంధించిన కరపత్రాలు జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు, విద్యార్థులలో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించేందుకు టీపీవీఎస్ మోడల్ పరీక్షను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని ఉద్దేశ్యంతో టీపీవీఎస్ నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బైరి సోమేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉయిక విష్ణు, నాయకులు ఆడ అర్జున్, ఆత్రం మోహన్, జుగ్నాక్ సంతోష్ పాల్గొన్నారు.

తపాల పొదుపు వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్

తపాలా పొదుపు వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా సబ్ డివిజన్ అధికారి షఫీఉద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని తపాలా కార్యాలయాలలో తపాల పొదుపు వారోత్సవాలు 24తేదీ వరకు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తపాలశాఖ ప్రవేశపెట్టిన పొదుపు పథకాలు రికరింగ్ డిపాజిట్ పథకం, పది సంవత్సరాలులోపు ఉన్న ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం, నేషనల్ సేవింగ్ స్కీం పథకాలు, ప్రవిడెంట్ పండ్ పథకం, సేవింగ్ అకౌంట్, టైం డిపాజిట్, ఉన్నట్లు తెలిపారు. అంతే కాకుండ ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు జరుపుకోవచ్చని అన్నారు.

బీఆర్ఎస్ అబద్ధాలు చెప్పే పార్టీ : కాంగ్రెస్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో నాలుగో రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు అల్లూరి సంజీవ్‌రెడ్డిలు కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాజిద్‌ఖాన్ మాట్లాడుతూ ఈ అబద్ధాలు చెప్పే పార్టీ ఏదైనా ఉంది అంటే అది బీఆర్ఎస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఆ తర్వాత ప్రజలకు మోసాగిస్తోందన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గిరిజనులకు 11.50లక్షల ఎకరాల అటవీ పోడు భూములకు ఎటువంటి షరతులు లేకుండా హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి, ఉపాధ్యాయుల నియమకాలు చేపడుతామని, ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఖదే సంతోష్, పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాంబ్లే శివాజీ, మండల అధ్యక్షుడు సంజయ్ దుబే, పట్టణ ఉపాధ్యక్షుడు సమీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాదిక్, మాజీ పట్టణ అధ్యక్షుడు వసీం ఖాన్, మావల సీనియర్ నాయకులు గౌస్, రాజు, మాజీ ఎంపీటీసీ సంద నర్సింగ్ ఉన్నారు.

కేజీబీవీని సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని కేజీబీవీ అర్బన్‌ను డీఈఓ ప్రణీత బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో పాఠాలను చదివించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్‌చార్జి దీప్తి ఉన్నారు.

తెలంగాణ రైతుల ప్రభుత్వం

● ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



నవతెలంగాణ-తలమడుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుదని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బుధవారం దేవాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని తెలిపారు. భారత దేశంలో ఏ.రాష్ట్రంలో కూడా లేని అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ రైతుల కష్టాలు తెలుసుకొని, రైతుల అభివృద్ధి కొరకు రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. రాష్ట్రంలో రైతులను రాజునూ చేయడమే ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిషన్ మాట్లాడుతూ జిల్లాలో 2.70 లక్షల గొర్రెలు, మేకలకు ఈ నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో మేకలు, గొర్రెలు ఉన్న రైతులు పశువైద్య సిబ్బంది తమ వద్దకే వచ్చి ఉచిత మందులు ఇస్తారని అన్నారు. కాపారులు సహకరించాలని అన్నారు. నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి దూద్‌రామ్, రాథోడ్, సర్పంచ్ అబ్దుల్లా గొర్రెల, మేకల పెంపకందార్లు పశువైద్య సిబ్బంది స్వామి, సౌమ్య, విజయ్ గోపాల మిత్రలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జోగు రామన్న భూమిపూజ చేశారు. బుధవారం పట్టణంలోని రణదీవే నగర్‌లో ముప్పై లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న రహదారి, డ్రైనేజ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పనులకు భూమిపూజ చేసి స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పనులను పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. అనంతరం నాలుగు వందల మంది లబ్దిదారులకు ఆసరా పెన్షన్ పథకం కింద మంజూరైన గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు అనేక ఇబ్బందులతో సతమతమవుతున్న ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని, ఈ విషయంలో ప్రజల్లోనూ చర్చ జరగాల్సిన అవసరముందని అన్నారు. పేదల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తీరుపై క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచెప్పాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు అనవసర విమర్శలు, దుష్ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని పేర్కొన్నారు. వారి



మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజానీ, కమిషనర్ శైలజ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, కౌన్సిలర్ రవి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్ష కార్యదర్శులు స్వరూప రాణి, భోడాగం మమత, నల్ల మహేందర్, బీసీ పట్టణ అధ్యక్షులు దాసరి రమేష్, పర్వీన్ భాను పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమా దేశ్ పాండే



నవతెలంగాణ-తలమడుగు

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి క్షమా దేశ్ పాండే అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని అన్నారు. ఫుడ్ సెక్యూరిటీ చట్టంపై గ్రామస్తులకు వివరించారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి, జీపీ కళ్లెం ఈశ్వర్ రెడ్డి, అరుగుల అశోక్, ఉమేష్ రావు, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, ఎంపీఓ దిలీప్ కుమార్, న్యాయవాదులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయశాఖ అధికారులు, అంగన్‌వాడీలు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నవతెలంగాణ-భైంసా

వైద్యులు బాధ్యత యుతంగా విధులు నిర్వర్తించి, పేద ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించాలని, వైద్యారోగ్య శాఖ కమిషనర్ డా. జే అజయ్ కుమార్ అన్నారు. బుధవారం వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు ఆయన ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో ఆస్పత్రిలో అన్నీ విభాగాలను మెరుగు పరుస్తామని అన్నారు. సిబ్బంది ఖాళీల సంఖ్యను భర్తీ చేస్తామని తెలియజేశారు. ఆర్థోపెడిక్ విభాగంలో శస్త్ర చికిత్సకు సంబంధించిన పరికరాలు లేవని వైద్యులు తెలియజేయడంతో ఆస్పత్రి నిధుల నుంచి ఖర్చు పెట్టాలని ఆయన ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కాశీనాథ్‌కు సూచించారు. డయాలసిస్ విభాగాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేయగా, స్థలం లేకపోవడంతోనే సమస్య ఏర్పడుతుందన్నారు. అదే విధంగా ఆస్పత్రిలో సీజేరియన్ల సంఖ్య తగ్గించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. డ్యూటీ డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం ఆస్పత్రి



నిర్వాహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, కొంత మంది వైద్యుల పని తీరును అభినందించారు. ఆయన వెంట డీసీహెచ్ఎస్ దేవేందర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.మల్లికార్జున్, సెక్షన్ ఆఫీసర్ మహ్మద్ యూనీస్, వైద్యులు సురేందర్, విజయానంద్ ఉన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

● నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-పెంబి



విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొసగుట్ట ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో ప్రొజెక్టర్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని పేర్కొన్నారు. పదిలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చాలని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. రూ.60లక్షలతో ఆశ్రమ నూతన భవనం నిర్మాణానికి త్వరలో చేపడుతామని అన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలకు మంచి విద్యనందించాలని అన్నారు. అనంతరం పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. విద్యార్థులకు ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఇశ్వరిబాయి, ఎంపీపీ కవిత గోవింద్, జెడ్పీటీసీ జానుబాయి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ రాజు, ఏసిఎంఓ శివాజీ, ప్రధాన ఉపాధ్యాయుడు ప్రకాష్, పీడీ రమేష్, నాయకులు గోవింద్, టికజీ, సాధశివ్, విక్రమ్ నాయక్, లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 25, 26 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పార్థసారథి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ పి.రాజేష్ కోచ్‌లు, పీఈటీ వీజీఎస్ రాకేష్, లక్ష్మణ్, నారాయణ, వీజీఎస్ జ్యోతి, స్వరణ్, ప్రియాంక రెడ్డి, నర్సమ్మ, దేవేంద్ర పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరెస్ట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు జిల్లా పర్యటన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మావల మండలం వాఘపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్‌ను బుధవారం ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం మావల పోలీసు స్టేషన్‌కు తరలించారు. మంత్రి పర్యటన అడ్డుకుంటామని పిలుపునివ్వడంతో భూపెల్లి శ్రీధర్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అదేవిధంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి తోట కపిల్‌ను ముందస్తు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నవతెలంగాణ-దిలావర్‌పూర్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని న్యూలోలం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై గంగాధర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా వైపు నుండి వస్తున్న ఏపీ 01 2558 నెంబరు గల బులేరో వాహనం, టీఎస్18టి 0938 నెంబరు గల ఆర్టీసీ బస్సును అది గమనించేందుకు ప్రయత్నించగా నిర్మల్ వైపు నుండి వస్తున్న టీఎస్18జి 7628 నెంబరు బైక్‌ను బొలెరో వాహనం బలంగా ఢీకొట్టడంతో బైక్ పక్కనే ఉన్న ఆర్టీసీ బస్సు కిందకు దూసుకెళ్లి నుజ్జు నుజ్జయింది. బైక్‌పై ప్రయాణిస్తున్న మన్మద్ గ్రామానికి చెందిన సాయిలు(30) అక్కడికక్కడే మృతిచెందాడు. బులేరో వాహనంలో సుమారు 25 మంది ప్రయాణికులు ఉండగా డ్రైవర్ గాయాలపాలయ్యారు. అతి వేగమే ప్రమాదానికి కారణమైందని స్థానికులు, పోలీసులు తెలిపారు.

మంత్రి కాన్వాయిని అడ్డుకున్న నాయకులు

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని మంత్రి కాన్వాయిని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. అంతలో పోలీసులు ఆందోళనా కారులను పట్టుకొని అరెస్ట్ చేశారు. నాయకులు మాట్లాడుతూ బోథ్ సమస్యలపై మంత్రికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలను, అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. అలాగే బోథ్ ఎమ్మెల్యేను పలుమార్లు విన్నవించిన రెవెన్యూ డివిజన్, డీఎస్పీ కార్యాలయం, తహసీల్దార్ నూతన కార్యాలయం, ఫైర్‌స్టేషన్ డిగ్రీ కళాశాల, మైనార్టీ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల కొరతను అలాగే బోథ్ నుండి తరలిపోతున్న కార్యాలయాలను వెంటనే వెనక్కి రప్పించేందుకు డిమాండ్ చేశారు. నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇలా అభివృద్ధి పనులు విన్నవించేందుకు వెళ్లిన నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా బోథ్ అభివృద్ధిని చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, నాయకులు శేఖర్, గుడాల శేఖర్, దినేష్, సల్ల రవి, బత్తుల రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్ర జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుకోవడమంటే అమరవీరుల ఆశయాన్ని ముందుకు తీసుకుపోవటమేనని అన్నారు. అయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ ఖానాపూర్ సబ్ డివిజన్ నాయకులు మడవి అంకుష్ రావు, జక్కుల రాజన్న అడ్డ గట్ట శంకర్, ముష్క శంకర్, మునువర్ వర్మ పాల్గొన్నారు.

సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని సొనాల గ్రామ జేఏసీ చైర్మెన్ దామెర్ల రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రుక్మణ సింగ్, సర్పంచ్ చట్లపల్లి సదానందం, బుధవారం బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత 60 రోజుల నుంచి సొనాల గ్రామాన్ని మండలంలో ఏర్పాటు చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మండలంగా ఏర్పాటు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన మంత్రి త్వరలోనే సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసే దిశగా ఎమ్మెల్యే, మంత్రిగా నేను ముందుకు వెళ్లడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్‌బీసీ నారాయణ, పోశెట్టి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నగేష్

నవతెలంగాణ-తలమడుగు

భరంపూర్ గ్రామంలోని గుట్టపైన ఉన్న వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ ఎంపీ నగేష్, మాజీ విజయ డెయిరీ చైర్మెన్ లోక భూమారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటుగా కేదరీశ్వర్ రెడ్డి, సర్పంచ్ పోత రెడ్డి, భూమారెడ్డి భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్ మండలంలోని బామ్ని(బి) గ్రామంలో రైతు జాదవ్ అమూల్‌కు చెందిన ఎద్దు పొలంలో మేత మేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తగలడంతో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఎద్దు విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు. ఎద్దు హఠాన్మరణంతో బాధితుడు దిగ్భ్రాంతి గురయ్యాడు.

నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని యశ్వంత్‌గూడ గ్రామపంచాయతీలోని కొత్తగూడలో చేపట్టిన నట్టల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీపీ గంద్రత్ రమేష్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి పనులను బీఆర్ఎస్‌కే దక్కుతుందని అన్నారు. యాదవులకు గొర్లు ఇవ్వడమే కాకుండా ఇచ్చిన గోర్లకు నట్టల నివారణ మందులు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ కుమ్ర లక్ష్మి రాజు, బీఆర్ఎస్ నాయకులు సెవ్వ జగదీష్ యాదవ్, గ్రామ సర్పంచ్‌లు దుర్వ రాంచందర్, పెందూర్ గంగారాం, ఉపసర్పంచ్ జయంత్, పశు వైద్య అధికారి సురేష్ సిబ్బంది, సీపీసీఎస్ డైరెక్టర్ కాంతారావు, ఎస్ఎంసీ చైర్మెన్ జైరాం, కొడప నారాయణ, నాగన్న, నవీన్, నరేష్, మల్లయ్య మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ పాట్ల భద్రతకు పకడ్బందీ చర్యలు

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఈవీఎం, వీవీ పాట్ల భద్రతకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం, వీవీ పాట్లు భద్రపరిచే గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ పాట్ల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, గోదాము పరిసరాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలని అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. సీసీ కెమెరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, భద్రతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాజస్వ మండల అధికారి రాజేశ్వర్, ఎన్నికల డీటీ జితేందర్ పాల్గొన్నారు.

ఉన్నత ఆశయాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్ గోపీనాథ్ సూచించారు. మండలంలోని బాబాపూర్ బీసీ గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఎంఈఓ మనుకుమార్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. వాటిని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వాటిని నెరవేర్చడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కన్వీనర్ వెంకటప్రసాద్, ప్రిన్సిపాల్ సృజన దేవి, మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ పుష్పలత పాల్గొన్నారు.

విద్యార్థిని సన్మానించిన ప్రిన్సిపాల్

నవతెలంగాణ-కోటపల్లి

చెన్నూర్ మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న అసరెల్లి రవికిరణ్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో జరిగిన జాతీయ 12వ సబ్ జూనియర్ విభాగం పోటీల్లో పాల్గొని జువెలిన్ త్రోలో ద్వితీయ బహుమతి పొంది రెండవ స్థానంలో నిలిచాడు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు సన్మానించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ లలిత పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పార్వతి చంద్రాజీ అన్నారు. బుధవారం మండలంలోని పిప్పల్‌ధరి గ్రామంలో నిర్వహించే కంటి వెలుగును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదవారికి కంటి వెలుగు ఒక వరమని అన్నారు. కంటి పరీక్షలు చేసి మందులు, మాత్రలు, కంటి అద్దాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన మల్లన్న జాతర మహోత్సవం

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని మలక్ చించోలి గ్రామంలోని పురాతన మల్లేశ్వర స్వామి శివాలయం మల్లన్న జాతర మహోత్సవం బుధవారం ముగిసింది. ఉదయం నుండి మల్లన యువజన సంఘం అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రాత్రి జాతరకు మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొని మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారి తీర్థప్రసాదాలు అందజేయగా ఆలయ నిర్వాహకులు మహేశ్వర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దశరథ రాజేశ్వర్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కాల్వ నరేష్, సీనియర్ నాయకులు తక్కాల రమణ రెడ్డి, బండి పోతన్న పాల్గొన్నారు.

వంతెన పనులు పరిశీలన

నవతెలంగాణ-జైనథ్

మండలంలోని తర్నం వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే జోగురామన్న వంతెన వద్ద పరిస్థితులను పరిశీలించారు. గత నాలుగు రోజుల కింద వంతెన పగుళ్లు తేలి ప్రమాదకరంగా మారడంతో వంతెన నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. పద్దెనిమిది నెలల కిందట జాతీయ రహదారి నిర్మాణం కోసం కేంద్రం స్వాధీనంలోకి వెళ్లిన వంతెన ఇటీవల ప్రమాదకరంగా మారడంతో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పనుల తీరుపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన సత్వర చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఆ దిశగా త్వరితగతిన పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, రైతుబంధు మండల అధ్యక్షులు లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి ఉన్నారు.

పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్ యాత్ర

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలోని స్థానిక సుభాష్‌నగర్‌లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీసీసీ సభ్యుడు నూకల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పథకాల గురించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, కేసీఆర్ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, కేసీఆర్ ఇస్తా అన్న నిరుద్యోగ భృతి వెంటనే ఇయ్యాలని కాంగ్రెస్ అధికారం లోకి వస్తే రైతులకు రూ.2లక్షల ఋణ మాఫీ చేస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500 లకే ఇస్తామని, ఆరోగ్య శ్రీ మీద 5లక్షల వరకు ఉచిత వైద్యం కల్పిస్తామని, అర్హులకు రూ.5లక్షలతో ఇల్లు కట్టిస్తామని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్, సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరి ఎండీ ముజాహిద్, డీసీసీ డెలిగేట్ పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ నాయకులు నెర్వేట్ల శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు మంతు రవి, మహిళా నాయకురాలు మల్లీశ్వరి పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కోటపల్లి

చెన్నూర్ మండలంలోని నాగపూర్ గ్రామ పంచాయితీలో బీజేపీ నేత గడ్డం వివేక్‌ను బుధవారం స్థానిక సర్పంచ్ బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. గ్రామంలో ప్రచారానికి వచ్చిన బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీ గడ్డం వివేక్ అతని కార్యకర్తలను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకొని వివేక్‌ను నిలదీశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఉండి తమ గ్రామానికి చేసింది ఏమి లేదని అన్నారు. బీజేపీ వివేక్ ఎంపీగా పనిచేసి తమ గ్రామానికి ఏమి చేసారో చెప్పాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని రాష్ట్రానికు వచ్చే నిధులు రాకుండా అడ్డుపడుతుంది అన్నారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రములో బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సుభిక్షంగా ఉందని ఏ పార్టీ నాయకులు మా గ్రామానికి రావొద్దని గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. వివేక్ గో బ్యాక్ నినాదాలు చేశారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బీజేపీ నాయకులను అడ్డుకున్నారు. చెన్నూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్‌నుగానీ, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గానీ దూశించినట్లు మాట్లాడితే చూస్తూ ఉరుకొమ్మని అన్నారు.

ప్రజలకు ఆహార భద్రతపై అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సామాన్య ప్రజలకు ఆహార భద్రత చట్టం-2013పై అవగాహన కల్పిస్తూ, కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ కే.తిరుమల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రేషన్ బియ్యంలో బయట దొరికే బియ్యం కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయని అన్నారు. రేషన్ బియ్యం వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార భద్రత చట్టం ప్రకారం పౌష్టికాహారం పొందడం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. పోషకాహారం అందించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో మండల స్థాయి అధికారులు వారి పరిధిలోని చౌకధరల దుకాణాలు, వసతి గృహాలను తనిఖీ చేయాలనీ సూచించారు. ఫుడ్ ఇన్స్‌పెక్టర్ వసతి గృహాలను, చౌకధరల దుకాణాలను, మధ్యాహ్న భోజనం, తదితర నిత్యావసర వస్తువులను తనిఖీ చేసి భోజనాలను రుచి చూడాలని సూచిస్తూ, నివేదికలను అందించాలని తెలిపారు. నాణ్యమైన పౌష్టికాహారం పొందడం చట్ట ప్రకారం తమ హక్కు అనే విషయం అందరికీ తెలిసినపుడే ఆహార భద్రత అనేది సాధ్యమవుతుందని అన్నారు. జిల్లాలో ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటికి ఉచిత బియ్యం పంపిణీ, విద్యాలయాల్లో మధ్యాహ్న భోజన పథకం, సంపూర్ణ పోషణ, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే భోజనం, అంగన్‌వాడీ కేంద్రాల కిషోర బాలికలు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారంపై చర్చించారు. గుడిహత్నూర్ మండలం మన్నూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరకులను సక్రమంగా సరఫరా చేయడం లేదని తనిఖీ సందర్భంలో గుర్తించామని అన్నారు. ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఐసీడీఎస్, జిల్లా అధికారులు, విజిలెన్స్ కమిటీలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, అధనపు కలెక్టర్లు నటరాజ్, రిజ్వాన్ భాషా షేక్, ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీజ, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఏఓ లింగమూర్తికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు జీవనం గడుపుతున్నారని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి అడప సతీష్, నాయకులు ప్రకాష్ గౌడ్, కృష్ణంరాజు, బిక్కాజి, రమేష్, వినయ్ కుమార్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, సయ్యద్ సోజర్, మేకల శ్రీనివాస్, సురేష్ చారి, శ్రీధర్, ఐల్లయ్య, రాజ్ కుమార్, రమేష్, భాస్కర్ చారి, రాజు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి

నవతెలంగాణ-జైనథ్

బీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం పూసాయి గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో కంత గ్రామంలో పనులను ప్రారంభించగా, కేంద్రం నిధులు ఇవ్వకపోయిన అవే పనులకు ఆదిలాబాద్ ఎంపీ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం చర్చనీయాంశంగా మారుతుంది. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు అమలు చేస్తానన్న వాగ్దానాలను పక్కనపెట్టి తెలంగాణ నిధులతో ఆదిలాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా ఉంటే బీజేపీ నాయకులు నిధులు మావి అంటూ కొబ్బరికాయలు కొట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఇప్పటివరకు ఆదిలాబాద్ ఎంపీ నిధులు జిల్లాకు జిల్లాకు కేటాయించడంలో జీరోగా మిగిలిందన్నారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ నిధులతో అభివృద్ధి చేస్తే, నిధులు కేంద్రం నుంచి వచ్చాయని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ లింగారెడ్డి, గ్రామ సర్పంచ్ పోతారెడ్డి, పలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'ఈత వనం నుంచి విద్యుత్ లైన్ వేయొద్దు'

నవతెలంగాణ-జన్నారం

కరెంటు లైన్‌ను ఈత వనం నుంచి వేసి మా ఈత వనం నాశనం చేయొద్దని మండలం లోని కిష్టాపూర్, చర్లపల్లి గీత కార్మికులు కోరుతున్నారు. మండలం లోని చర్లపల్లి, గ్రామం చెరువు కట్టపై గల ఈత వనంలో సంవత్సరాల కాలంగా ఈదులు కల్లు గీస్తు జీవనోపాధి పొందుతున్నామని, ఇప్పుడు విద్యుత్ అధికారులు స్థలం లేనట్లు చెరువు కట్టపై చెట్ల మధ్యన నుంచి విద్యుత్ లైన్ వేస్తున్నారని వాపోయారు. దీంతో గతంలో కొన్ని ఈత చెట్లను తొలగించారని, ఇప్పుడు మరిన్ని చెట్లను తొలగిస్తూ మా పొట్ట కొట్టవద్దని వాపోతున్నారు. ఈ విషయంలో ఎక్సైజ్, విద్యుత్ అధికారులు చొరవ తీసుకుని విద్యుత్ లైన్ వేరే చోట నుంచి వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు పర్కాల తిరుపతిగౌడ్, ఉయ్యల రాజగౌడ్, ఎల్లగౌడ్ ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-వేమనపల్లి

మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జడ్పీ సీఈఓ కె.నరేందర్ పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ఎక్కువ మంది కూలీలు ఉపయోగించుకునేల చూడాలన్నారు. నర్సరీ మొక్కల పెంపకంలో నిర్లక్షంగా ఉండ కూడదని, తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులు వేగవతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పల్లే ప్రగతి పనులు నిరంతరం చేయాలని, గ్రామ పంచాయతీ, ఉపాధి హామీలో అన్ని రికార్డ్ లు అప్డేట్ చేసుకొని అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎపీఓ సత్య ప్రసాద్, ఈసీ మధుకర్ పాల్గొన్నారు.

కొత్తపెల్లిలో సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని కొత్త పెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం.ప్రమీల ఆయా లక్ష్మితో పాటు కొత్తపెల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సిహెచ్ రాజేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రసాద్, ఉపాధ్యాయిని స్వప్న పాల్గొన్నారు. మాదారం అంగన్‌వాడీ కేంద్రంలో చేతుల శుభ్రత పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్ మీన స్థానికులకు అవగాహన కల్పించారు.

ధరణి పోర్టల్ వలన ఏజెన్సీ ప్రాంత రైతులకు నష్టం

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంతో పాటు బాబా సాగర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజా గోస బీజేపీ భరోసా శక్తి కేంద్రాల స్టీరింగ్ కార్నర్ మీటింగ్ సమావేశాలు ఏర్పాటు చేశారు. సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన ప్రజా గోస సమావేశంలో సిర్పూర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ధరణి పోర్టల్ తీసుకువచ్చి కేసీఆర్ రైతుల నడ్డి విరిచాడని, ఏజెన్సీ ప్రాంతాల్లో వివాదాస్పద భూముల్లో పెద్ద ఎత్తున అలజడి చెలరేగిందని, యాజమానులు ఖాస్తుదారుల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి కారణం కేసీఆర్ అయ్యాడని విమర్శించారు. వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దుచేసి ఏజన్సీ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలో వచ్చిన వెంటనే ప్రతి నిరుపేదకు ఇండ్లు కట్టించే భాధ్యతను భుజానికి ఎత్తుకుంటుందని, పోడు భూముల సమస్యను పరిష్కరిస్తుందని, అలాగే ధరణి పోర్టల్‌ను ఎత్తివేసి రెవెన్యూ సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామగోని తిరుపతి గౌడ్, సర్పంచ్ చౌదరి నానయ్య, సీనియర్ నాయకులు ఎల్ములే మల్లయ్య, భాజపా

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 404 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
UDDAV VITHAL GOTMUKHALE, & Others
.... Opponents

To,
OP-1 UDDAV VITTHAL GOTMUKHALE, S/o. VITTHAL, aged about: 45years, Occ: Forest Guard- Range Forest Office, Jiwati, R/o. Vill: Pattaguda, Tq: Jiwati, Dist: Chandrapur, Maharastra.
OP-2 VISHNU GAWALE, S/o. BHUJANG RAO, aged about 52 years, Occ: Conductor-TSRTC, Adilabad, R/o. H.NO.9-96, Teachers Colony, Adilabad, Telangana.
OP-3 AMBADAS GURNULE, S/o. DASHARATH, aged about 50 years, Occ: Driver-TSRTC, Adilabad, R/o. H.NO.2-71/11, Vill: Junoni, Mdl: Bela, Dist: Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal Officer for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 410 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad-II.
.... Disputant
And
SUDERSHAN BHAGATH, & Others
.... Opponents

To,
OP-1 SUDERSHAN BAGHATH, S/o. Ambadas, aged about: 48years, Occ: Police Constable. P.C. No.347 A.R.H.Q Adilabad, R/o. H.No. 4-4/24/334, Sanjaynagar, Adilabad, Adilabad, Telangana.
OP-2 MADHAV MESRAM, S/o. NAGO RAO M, aged about: 48years, Occ: Police Constable. P.C. No.68 A.R.H.Q Adilabad, R/o. H.No.1-57, Jatharla, Bazarhathnooor, Adilabad, Telangana.
OP-3 IZAZ AHMED MOHAMMAD, S/o. MAQBOOLAHMED MD, aged about 48 years, Occ: Police Constable. P.C. No.406 A.R.H.Q Adilabad, R/o. H.No: 2-2-212, Ambedkar Nagar, Adilabad, Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal Officer for the Disputant, Adilabad-II.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 412 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad-II.
.... Disputant
And
VENKAT RAO KURUSENGA, & Others
.... Opponents

To,
OP-1 VENKAT RAO KURSENGA, S/o. DHAVU, aged about: 40years, Occ: SGT MPUPS Devapur Mdl. Indravelly Dist. Adilabad. R/o. H.No. 14-2-53/69, Old Utnoor, Mdl. Utnoor, Dist. Adilabad,Telangana.
OP-2 SRINIVAS KURMA, S/o BAPU RAO, aged about 38 years, Occ: SGT MPPS Lakkaram Mdl. Utnoor Dist. Adilabad., R/o. H.No.2-35, Old Utnoor, Mdl. Utnoor, Dist. Adilabad, Telangana.
OP-3 SRINIVAS KURSENGA, S/o DEVU, aged about 36 years, Occ: SGT Govt AHS (M) Mamidiguda Dist. Adilabad., R/o. H.No.14-2-52/16, Old Utnoor, Mdl. Utnoor, Dist. Adilabad, Telangana.
OP-4 JANGU ATHRAM, S/o MANIRAM, aged about 37 years, Occ: SA ZPSS Lakkaram Mdl. Utnoor Dist. Adilabad., R/o. H.No.1-143/1, Vill. Ramnagar, Mdl. Sirpur-U, Dist. Adilabad, Telangana.
OP-5 DEVIDAS JAVADE, S/o LAXMAN RAO, aged about 37 years, Occ: Telugu Pandit Gr-II MPUPS Keslaguda Mdl. Indravelly, Dist. Adilabad., R/o. H.No. 1-34, Vill. Dasnapur, Mdl. Indravelly, Dist. Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal Officer for the Disputant, Adilabad-II.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 415 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal.
.... Disputant
And
GANGANNA SIRGARAPU, & Others
.... Opponents

To,
OP-2 Mr/Mrs. PHANEENDHAR MENCHU, S/o. GANGAIAH, aged about: 31 years, Occ: S G T, MPPS Thimmapur, R/o. H.No. 1-13, Vill: Temburni, Mdl: Dilawarpur, Dist: Nirmal, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Foreman for the Disputant, Nirmal

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 416 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal.
.... Disputant
And
SAI KUMAR SARASWATHI, & Others
.... Opponents

To,
OP-2 IQBAL MOHAMMED, S/o. MOIN-UDDIN MD, aged about 53 years, Occ: PC NO 1206 AR Head Constable PH Quarters Nizamabad, R/o. H,NO:1-10-136, Phulong, Nizamabad, Dist: Nizamabad, Telangana
OP-3 ANVESH BABU CHITHARLA, S/o. BHOJANNA CH, aged about 31 years, Occ: GDS Mail Courier Post Office Bolsa B.O, R/o. H,NO:5-5-27/32, Burood gally, Gandhi Nagar, Nirmal, Dist: Nirmal, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal officer for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 406 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Adilabad.
.... Disputant
And
SHESHI RAJ GAJARLA, & Others
.... Opponents

To,
OP-1 SHESHI RAJ GAJARLA, S/o. NARSA GOUD, aged about: 37years, Occ: Business, R/o. H.NO-1-7-143/134, Maheshnagar, Vidhyakiran School Kapra, Hyderabad, Telangana.
OP-2 LAXMAIAH KONDAGURLA, s/o POSHAM K, aged about 55 years, Occ: Language Pandit GR-I ZPSS T/M Utnoor, R/o. HNO.2-160/1, Lakkaram, Utnoor, Adilabad, Telangana.
OP-4 SHRIKANTH RAMPALLY, s/o SHANKAR R, aged about 32 years, Occ: Junior Asst. In Rk-5 Incline Srirampur Area, R/o. HNO.9-141, Goseva Mandal, Mancherial, Mancherial, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal Officer for the Disputant, Adilabad-I.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 417 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal.
.... Disputant
And
RAMCHANDER RAO NAIK DARAM-SOTH, & Others
.... Opponents

To,
OP-2 THIRUPATHI JADI, S/o. GANGAN-NA, aged about 26 years, Occ: Agri. Extension Officer - Asst. Director Of Agriculture Bhainsa, R/o. H.No. 7-1, Vill: Pedda Bellal, Mdl: Kadam, Dist: Nirmal, Telangana.
OP-4 AKASH MOTERAO, S/o. YASH-WANTH, aged about 21 yrs, Occ: Agri. Extension Officer - Asst. Director Of Agriculture Bhainsa, R/o. H.No. 1-131/4, Vill: Takli, Mdl: Bhainsa, Dist: Nirmal, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal officer for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 418 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal.
.... Disputant
And
NAGARAJU THOGITI, & Others
.... Opponents

To,
OP-1 NAGARAJU THOGITI, S/o. ANAN-DAM, aged about: 43years, Occ: Principal At JVNR Vidyanikethan High School Nirmal., R/o. H.No. 1-3-163/1B, AN Reddy Colony, Nirmal, Dist. Nirmal,Telangana.
OP-4 VENKATA GANGA MOHAN TOGI-TI, S/o VENKATAANANDAM, aged about 47 years, Occ: Police Constable PC-492 Nizamabad RPS Dist. Nizamabad., R/o. H.No. 1-3-163/1, Shastrinagar, Nirmal, Dist. Nirmal, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal officer for the Disputant, Nirmal.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 419 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal.
.... Disputant
And
NARSING RAO BALAKKAGARI, & Others
.... Opponents

To,
OP-1 NARSING RAO BALAKKAGARI, S/o. RAMA RAO, aged about: 33years, Occ: Proprietor Kanakadurga Plastics Vill. & Mdl.Sarangapur Dist.Nirmal., R/o. H.No.5-126/7, Vill. Kowtla (B), Mdl. Sarangapur, Dist. Nirmal, Telangana
OP-2 LALANNA VANGA, S/o. GOVIND REDDY, aged about 48 years, Occ: SGT MPPS Dhani Dist. Nirmal., R/o. H.No.1-93, Vill.Kowtla (B), Mdl.Sarangapur, Dist. Nirmal, Telangana
OP-3 RAM REDDYAIRA, S/o. CHINNA-IAH, aged about 44 years, Occ: School Asst. GHS Jummerathpet Dist. Nirmal., R/o.H.No.5-16, Vill.Kowtla (B), Mdl. Sarangapur, Dist: Nirmal, Telangana
OP-4 BHARATH REDDYAIRA, S/o. RAM REDDY, aged about 34 years, Occ: Police Constable ARPC-2175 AR Nizamabad., R/o. H.No:1-1, Vill. Kowtla (B), Mdl. Sarangapur, Dist: Nirmal, Telangana
OP-5 SHIVA KUMAR SHEGGAM, S/o. SHANKAR, aged about 36 years, Occ: Police Constable PC-3126 PS Kubeer Dist. Nirmal.,R/o. H.No:7-2-1/1, Bagulawada, Nirmal, Dist: Nirmal, Telangana

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal Officer for the Disputant, Nirmal

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, AT ADILABAD
ARB. No. 420 Of 2022

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Br. Nirmal.
.... Disputant
And
VIJAY KUMAR BRAHMAROUTHU, & Others
.... Opponents

To,
OP-2 RAJASHEKAR VARMA NAMPELLI, S/o. KISHTAIAH, aged about 54 years, Occ: Constable PC-2025, PS Lokeshwarm Nirmal,R/o. H.No 6-2-90, Near Saragamma Temple, Kasba, Nirmal, Dist : Nirmal, Telangana.
OP-3 SONE RAO TODASAM, S/o. DHARMU, aged about 55 years, Occ: Constable PC-1991, PS Lokeshwarm Nirmal, R/o. H.No 5, Neradigonda, Mdl : Neradigonda, Dist : Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 18-03-2023 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// **BY ORDER OF THIS COURT** //
Legal Officer for the Disputant, Nirmal

ఫిట్ స్టోర్ రికార్డులను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-నస్పూర్



అండర్ గ్రౌండ్ గనులలో స్టోర్స్ తనిఖీలో భాగంగా బుధవారం జీఎం(స్టోర్స్) బసివి రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఇంజనీర్ రమేశ్ బాబు, డీజీఎం(స్టోర్స్) సోమశేఖర్ శ్రీరాంపూర్ ఏరియా సందర్శించినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్కే-6 గని ఫిట్ స్టోర్, రికార్డులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-5,6 గ్రూప్ ఆఫ్ మైన్స్ ఏజెంట్ ఎవీరెడ్డి, ఆర్కే-6 గని మేనేజర్ ఇ.తిరుపతి, ఆర్కే-5,6 గ్రూప్ ఇంజనీర్ బి.వీరన్న, సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, వెంటిలేషన్ ఆఫీసర్ రాం నర్సయ్య, ఫిట్ ఇంజనీర్ ఎ.శ్యాం కుమార్, ఇంజనీర్ ఆర్.మహేష్, సంక్షేమాధికారి కె.సునిల్ కుమార్ పాల్గొన్నారు.

అన్నాభావు సాఠే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ-నార్నూర్



మండల కేంద్రంలో నిర్మించిన సాహిత్య రత్న డాక్టర్ అన్నాభావు సాఠే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి రావాలని జెడ్పీ చైర్మెన్ జనార్దన్ రాథోడ్‌ను అన్నాభావు సాఠే మండల అసోసియేషన్ అధ్యక్షుడు మహేందర్ సభ్యులతో కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా వచ్చే నెల 12న ఆదివారం 12.30 గంటలకు విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉట్నూర్‌లోని జెడ్పీ చైర్మెన్ నివాసంలో అన్నా భావు సాఠే అసోసియేషన్ సభ్యులు కరపత్రాలు విడుదల చేశారు. ఆహ్వానపత్రం అందించిన వారిలో అసోసియేషన్ సభ్యులు నర్సింగ్ మోరే, రాజ్‌పంగే అనిల్, డి.రాజు, మధు, గాయక్వాడ్ దిగాంబర్, షేక్ అహ్మద్, కిషోర్, జీవాలే రాము పాల్గొన్నారు.

శనగ టోకెన్ కోసం రైతులకు తప్పని తిప్పలు

- కార్యాలయం వద్ద రైతుల నిద్ర

నవతెలంగాణ-ముథోల్



శనగపంట విక్రయించడానికి టోకెన్ల కోసం మండల రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రాథమిక సహకార సంఘం ద్వారా క్వింటాలు రూ.5 వేల 335 ధర నిర్ణయించారు. దీంతో నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం అర్ధరాత్రి నుంచి పాదరక్షలతో క్యూలైన్ కట్టి ఆఫీసర్ల కోసం ఎదురు చూశారు. కొంతమంది రైతులు కార్యాలయం వద్ద నిద్రించారు. పంటను విక్రయించి, అవసరాలు తీర్చుకోవాలని ఆశతో ఉదయం నుంచే బారులు తీరారు. పీఏసీఎస్ సీఈఓ సాయిరెడ్డి, ఏసీఈఓ నగేష్, సిబ్బంది, టోకెన్‌లను బుధవారం రైతులకు పంపిణీ చేశారు. టోకేంద్రాన్ని తహసీల్దార్ శ్యాంసుందర్ బుధవారం పరిశీలించారు. రైతులు అధైర్యపడవద్దని సూచించారు. రైతులకు ఆయన సూచించారు. రైతులు సీపీఎస్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జైపూర్

ప్రభావిత గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి డిప్యూటీ సీఎంఓ రమేశ్ బాబు సూచించారు. బుధవారం రామారావుపేట్ గ్రామంలో స్థానిక సర్పంచ్ నామాల సత్యవతి తిరుపతి, ఎంపీటీసీ పెద్దల బాపుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి, పురుషోత్తంరెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి ప్రభావిత గ్రామమైన రామారావుపేట్‌లో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వైద్య శిబిరానికి హాజరైన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆధునిక వైద్య సేవలు అవసరమైన వారకి ఆర్కే-8 డిస్పెన్సరీ ద్వార రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి ద్వార వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. రామారావుపేట్‌లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్‌కు సర్పంచ్ సత్యవతి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సకల సౌకర్యాలు

నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రిలో సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీటీ స్కాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా అన్ని వసతులను సమకూర్చుతున్నామని అన్నారు. జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్‌ను యంత్రాన్ని ప్రారంభించారు. పేదరికం కారణంగా ఖరీదైన వైద్యానికి దూరమవుతున్నారని అన్నారు. అలాంటి వారి కష్టాలను తీర్చడానికే జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సీటీ స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థిక భారంతో పాటు దూర భారం తగ్గిందని తెలిపారు. జిల్లా ఆస్పత్రుల్లో పడకల సంఖ్య పెంచుకోవడం జరిగిందని అన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం చేపట్టిన చర్యలతో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగిందని అన్నారు. సర్జరీలు, సీజెరీయన్లును పూర్తిగా తగ్గించగలిగామని అన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా వివిధ వ్యాధుల నిర్ధారణ పరీక్షల సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. రూ. 42 కోట్లతో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి భవన సముదాయన్ని నిర్మిస్తున్నామని అన్నారు. అదే విధంగా వైద్య కళాశాల ఏర్పాటుకు రూ.166 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా వైద్య కళాశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు రూ.30 కోట్లతో నిర్మించిన మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో 2వేల డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. వాటిలో 1200 ఇండ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందని అన్నారు. వీటిని కూడా సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, రేఖా నాయక్, టీఎస్ఐడీసీ చైర్మెన్ వేణుగోపాలచారి, కలెక్టర్ వరుణ్ రెడ్డి, జెడ్పీ చైర్మెన్ విజయలక్ష్మి రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఓటర్ల చేతిలోనే నాయకుల భవిష్యత్తు

- ప్రజాసేవ చేయడం పూర్వజన్మ సుకృతం
- ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు

నవతెలంగాణ-మంచిర్యాల

ఓటర్ల చేతిలోనే రాజకీయ నాయకుల భవిష్యత్ ఆదారపడి ఉంటుందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. బుధవారం తన స్వగ్రామం అయిన పాత మంచిర్యాల ఎనిమిదో వార్డులో రూ. కోటి 60 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవ చేయడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. ప్రభుత్వ నిధుల ద్వారా ప్రజలకు కావలసిన మౌలిక వసతులు అభివృద్ధి పనులను రాజీ పడకుండా చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో దాదాపు అన్ని వార్డుల్లో మెరుగైన రోడ్లు, మురికి కాలువలు, విద్యుత్‌తో పాటు పార్కులను ఏర్పాటు చేస్తున్నామని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు అభివృద్ధి జాడలేదని విమర్శలు చేయడం హాస్యస్పదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాల రాజకీయ భాష విధానం సిగ్గుచేటుగా ఉంటుందని, అలాంటి వారికి ప్రజలు తమ విలువైన ఓటుతో గుణపాఠం చెప్పక తప్పదని హితవు పలికారు. చీరలు భోజనం అంటూ ప్రజలను మభ్యపెట్టే నాయకుల స్వార్థ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పాత మంచిర్యాలలో జన్మించడం, ఈ ఊరి అభివృద్ధికి తాను చేసే సేవ గర్వంగా ఉంటుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాటు మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. పాత మంచిర్యాలలో కమ్యూనిటీ హాల్, పార్కు, క్రీడ మైదానం, రోడ్ల వెడల్పు అనేక సదుపాయాలకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొలిశెట్టి సునీత, మహేశ్వరి, మాదంశెట్టి సత్యనారాయణ, అంకం నరేష్, సురేష్ బల్దువ, డీసీసీబీ డైరెక్టర్ ఎర్రం తిరుపతి, రైతు సమితి మండల కన్వీనర్ తూముల వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గురుడుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున కార్యదర్శులు బుధవారం మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.91 వేలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి, ఆసిఫ్ అలీ, ప్రదీప్‌గౌడ్, కైలాష్, రాహుల్, సందీప్ ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ అన్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు సరైన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అద్దాలు ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చైర్మెన్ వెంట మున్సిపల్ కమిషనర్ రత్నాకర్ రావు, వైద్య సిబ్బంది ఉన్నారు.

టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో టెన్త్ ఇంటర్నల్ మార్కుల రికార్డులను మార్కుల పరిశీలన బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. ఎఫ్ఎ(1), ఎఫ్ఎ(2). ఎఫ్ఎ(3), ఎఫ్ఎ(4) నిర్మాణాత్మక పరీక్షల రికార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం సర్టిఫికేట్ పాఠశాల ఎస్ఓకు అందజేశారు. వారి వెంట బృందం సభ్యులు గావుడె హన్మంతు, సభ్యులు ముంజం శ్యాంరావు, శ్యాంసుందర్ ఉన్నారు.

స్వేరోస్ ఫెలోషిప్‌కు 25 లోపు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ ఆసిఫాబాద్

స్వేరోస్ ఫెలోషిప్ కోసం ఈనెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని స్వేరోస్ నెట్ వర్క్ వైస్ చైర్మన్ ఊశన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుండి ప్రతిభవంతులకు స్వేరోస్ ఫెలోషిప్ అందజేయడం జరుగుతుందని పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫెలోషిప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పదో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాల కోసం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమంత్ షిండే 9440992907, జిల్లా కోఆర్డినేటర్ చైతన్యకుమార్ 9652085301 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రంలో గత రెండు రోజుల కింద జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన సింధుల రాములు కుటుంబాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్ రెడ్డి పరామర్శించి, నిత్యవసర వస్తువులు, బట్టలు అందజేశారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గణపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నట్టల నివారణకు మందులు వేయించాలి

నవతెలంగాణ-నార్నూర్

రైతులు, పశుపోషకులు మేకల, గొర్రెల నట్టల నివారణకు మందులు తప్పనిసరిగా వేయించాలని వీఏ అబ్దుల్ అల్తాఫ్ అన్నారు. బుధవారం మండలంలోని భీంపూర్ గ్రామంలో నట్టల నివారణ శిబిరాన్ని నిర్వహించి, ఉచిత మందులు వేశారు. రైతులు, పశుపోషకులు నట్టల నివారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువైద్య సిబ్బంది ప్రభాకర్, సునీల్, శంకర్ ఉన్నారు.

ఆటోమేటిక్ స్టాటర్లను రైతులు స్వచ్ఛందంగా తీసివేయాలి

నవతెలంగాణ-కౌటాల

ఆటోమేటిక్ స్టాటర్లను రైతులు స్వచ్ఛందంగా తీసివేయాలని విద్యుత్ శాఖ డీఈ రాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని గుండాయిపేట్, వీర్ధండి గ్రామాల్లో పర్యటించి ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించాలని రైతులకు సూచించారు. ఆటోమేటిక్ స్టాటర్ల వల్ల విద్యుత్ వృథా అవుతుందని, గ్రౌండ్ లెవల్ వాటర్ తగ్గి రాబోయే కాలంలో నీటి కొరత కూడా ఏర్పడుతుందని, రైతులు కెపాసిటర్లు పెట్టుకొని విద్యుత్‌ను పొదుపు చేయాలని రైతులకు సూచించారు. ఆయన వెంట మండల విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, సిబ్బంది ఉన్నారు.

నట్టల మందుల ఉచిత పంపిణీ

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి శంకర్ తెలిపారు. 22 నుండి 28 వరకు నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాల్లో భాగంగా బుధవారం మండలంలోని నిర్వచింతల్ గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ తమ గొర్రెలు, మేకలను శిబిరానికి తెచ్చి నట్టల మందులు వేయించుకున్నట్లు తెలిపారు. అలాగే మందల వద్దకు వెళ్లి నట్టల నివారణ మందులు ఉచితంగా వేయనున్నట్లు, రైతులు తమకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి సూచించారు. ఈ ప్రత్యేక శిబిరంలో స్థానిక సర్పంచ్ గోపాల్, వైస్ ఎంపీపీ, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీఐ

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నారాయణ బుధవారం ఎమ్మెల్యే రేఖ నాయక్‌ను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలో సర్కిల్‌లో మంచి సేవలు అందించాలని, పేదలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-ఖానాపూర్

సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్లను బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. నిర్మల్ జిల్లా సంత్ సేవాలాల్ జయంతి కమిటీ సభ్యులు కలిసి ఘనంగా జరిగే జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా నాయకులు ఖానాపూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయివేటీకరణను ఆపాలి

● సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్



నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్ర ప్రభుత్వం రైల్వే సంస్థను ప్రయివేటీకరణ ఆలోచనలను విరమించుకోవాలని, రైల్వే శాఖలోని ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైల్వే క్యాజువల్, కాంట్రాక్టు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మారుమూల ప్రాంతాలలో ప్రతి సంవత్సరం ట్రాక్‌లు వేస్తున్నారని, భారతీయ రైల్వేలు రవాణా కార్యకలాపాలు అందించటమే కాకుండా దాని సేవల ద్వారా దేశ అభివృద్ధికి కూడా రైల్వే శాఖ దోహద పడుతుందని తెలిపారు. ప్రజలకు అందుబాటు ధరలో ప్రయాణించేందుకు వీలుగా ప్యాసింజర్ రైళ్లను సబ్సిడీ ధరలతో నడుపుతున్నరని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలు లాభలను పొందడం కోసం రైల్వేలను ప్రైవేట్ పరం చేస్తున్నారని,70 ఏళ్లుగా ప్రజల సొమ్ముతో నిర్మించిన ఆస్తులను ఇప్పుడు నేషనల్ మనిటైజెషన్ పైపులైన్ పేరుతో కార్పొరేట్ లకు దోచి పెడుతున్నారని అన్నారు. 2031 సంవత్సరం నాటికీ సరుకు రవాణా రైళ్లు, 30 శాతం రైల్వే స్టేషన్లు, లాభాలు అర్జించే ఏసీ రైళ్లు, 265 గూడ్స్ షెడ్‌లు, రైల్వే కాలనీలు, ఆసుపత్రులు, ఉత్పత్తి యూనిట్లు, డీఎఫ్సి మొదలైనవి ప్రైవేటీకరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు. దీంతో ధరలు పెరిగి ప్రజలపై భారం పడుతుందని, రైల్వేలో 17 లక్షలు మంది రెగ్యులర్ ఉద్యోగులు సంఖ్య ప్రస్తుతం దాదాపు 12 లక్షలు చేరుకుందని మరోవైపు 3 లక్షలు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఎన్‌పీఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను దోపిడీ చేసేందుకు, కాంట్రాక్టర్లు లాభాలు పొందెందుకు వీలుగా కాంట్రాక్టు విధానాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. అన్ని విభాగంలో కోర్ లేదా నాన్ కోర్ సెక్టర్, శాశ్వతమైన ఉద్యోగులు పనులను కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్నారని, వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేదన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలిని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టు కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులు సంపత్, నాగరాజు, ప్రసాద్, స్వరూప, కుమార్ పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం బహిష్కరణ

నవతెలంగాణ-దండేపల్లి

దండేపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువైద్య శిబిరాన్ని గొర్రెలు, మేకల పెంపకం దారులు బహిష్కరించారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకదారుల సంఘం అధ్యక్షులు అల్లంల కుమారస్వామి మాట్లాడుతూ కాలానుగుణంగా ఇవ్వవలసిన మందులు ఆలస్యంగా ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయం దాటిపోయిన తర్వాత మూగజీవాలకు మందులు వేస్తే పనిచేయవని అవి అవసరం లేదని వెనక్కు పంపినట్లు పేర్కొన్నారు. గాలికుంటు, నట్టల నివారణ మందులు సకాలంలో అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం నాయకులు గడ్డి తిరుపతి, రాంపల్లి మహేష్, చౌటపల్లి మల్లేష్, గొట్ల అశోక్, లింగన్న, భూమేష్, మల్లేష్, బాలకృష్ణ, ప్రశాంత్, శ్రీధర్, శ్రీనివాస్, సత్తన్న పాల్గొన్నారు.

కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాదీనం

నవతెలంగాణ-భీమారం

కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు బుధవారం స్వాదీన పరుచుకున్నారు. మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 263 గల ఒక ఎకరం భూమిని అధికారులు స్వాధీన పరిచికొని, తెలంగాణ గ్రామీణ క్రీడా మైదానం కోసం గ్రామ పవచాయితీకి అప్ప గించారు. గ్రామానికి చెందిన సదరు రైతు ఉష్కమల్ల రమేష్ ఆ భూమిలో ఆయిల్‌ఫాం మొక్కలను నాటగా వాటిని సిబ్బందితో తోలగించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అరుణను వివరణ కోరగా ప్రభుత్వ అవసరాలను దృష్టిలో ఉంచుకొని గతకొంత కాలం క్రితం ప్రభుత్వ భూమిగా గుర్తించామని తెలిపారు. సదరు రైతు గతంలో పత్తి పంట సాగు చేస్తుండగా ఇది ప్రభుత్వ భూమి అని చెప్తుండగా కూడా తాజాగా ఆయిల్‌ఫాం మొక్కలు నాటినట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వ పరమైన చర్యల్లో బాగంగా మొక్కలను తోలగించినట్లు తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికులకు క్వార్టర్లను ఇవ్వాలి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ఖాళీ క్వార్టర్స్ ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో సుమారు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, కాలువలు శుభ్రం చేయడం మొదలుకొని, నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసే వరకు ప్రతి విభాగాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ముఖ్య భూమిక పోషిస్తున్నారని తెలిపారు. సింగరేణి ప్రతి విభాగంలో కాంట్రాక్టు కార్మికులే పనిచేస్తున్నారని, సింగరేణి పర్మినెంట్ కార్మికుల కన్న తక్కువ వేతనంతో ఎక్కువ పని చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికుడేనని, సింగరేణి యాజమాన్యం కార్మికుల శ్రమను, కార్మికులను గుర్తించక పోవడం విచారకరం అని అన్నారు. కార్మికుల శ్రమతో ఉత్పత్తిలో సింగరేణి సంస్థ లాభాల బాటలో ముందుకు సాగుతోందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులలో అధిక భాగం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలే అరకొర జీతాలతో కాలంవెల్లదీస్తున్నారన్నారు. అర్థాకలితో అలమటిస్తు చాలిచాలని జీతాలతో కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వైద్య ఖర్చులతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పైగా మెజార్టీ కార్మికులకు ఎవరికి కూడా సొంత ఇండ్లు లేవని, కిరాయికి ఉండాల్సిన పరిస్థితి ఉందని, వచ్చే అరకొర జీతాలతో ఒక భాగం రూమ్ రెంట్‌కి, కరెంటు బిల్లుకే వెళుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సికేఎస్-సీఐటీయూ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వెల్పుల కుమారి, గట్టు మహేందర్, నాయకులు సంపత్, కళా, సరోజన, శిరిష, సమ్మయ్య, సతీష్, శ్రీనివాస్, రంజిత్, కుమార్ పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఐకేపీఓ పనిచేస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అల్లూరు లోకేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో వీఓఏల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.21 చెల్లించాలని కోరారు. వేతనాలను వారి అకౌంట్లలో జమ చేయాలని అన్నారు. రూ.10 లక్షల కనీస బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐకేపిలో పని చేస్తున్నప్పటికీ సరైన గుర్తింపు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే వీఓఏలకు అండగా ఉండి పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఓఎల సంఘం జిల్లా అధ్యక్షురాలు చందేకర్ జ్యోతి, జిల్లా కోశాధికారి సునీత, కల్పన, రాధ, అర్చన, సుదర్శన్, రమేష్, మహేష్, రమ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సెలక్షన్ లిస్టు విడుదల చేయాలి

నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియాలో ఫిబ్రవరి 4వ తేదీన నిర్వహించిన చార్జర్ ఆఫ్ సేఫ్టీ ల్యాంప్ పరీక్ష ఫలితాల జభితాను వెంటనే విడుదల చేయాలని హెచ్ఎంఎస్ నాయకులు ఏరియా కార్యదర్శి తిప్పారపు సారయ్య, కేంద్ర ఉప కార్యదర్శి అనిల్ రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలు నిర్వహించిన రోజే ఫలితాలు విడుదల చేయాల్సి ఉండగా కావాలని జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఈ జాప్యం వలన పైరవీ కారులు పెద్ద మొత్తంలో లంచాలు వసూలు చేసి ఫలితాలను తారుమారు చేసే అవకాశం ఉందని అన్నారు.

రహదారి పొడవున సైడ్రైన్ నిర్మించాలి

నవతెలంగాణ-జైపూర్

మంచిర్యాల నుంచి శివ్వారం మీదుగా చెన్నూర్ మండలంలో కలుపుతున్న ప్రధాన రహదారిలో సైడ్రైన్ నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ ఆవిడపు గణేష్ కోరారు. బుధవారం చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను కలిశారు. ప్రధాన రహదారి విస్తరణలో భాంగా ఏర్పాటు చేసిన రోడ్డులో హనుమాన్ దేవాలయం నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణతో డ్రైనేజీ సమస్య ఏర్పడిందని సర్పంచ్ గణేశ్ వివరించారు. రోడ్డు వెడల్పు కారణంగా గతంలో నిర్మించిన సైడ్రైన్ రోడ్డు విస్తరణలో కూడుకుపోవడంతో డ్రైనేజీ సమస్య ఏర్పడిందని ఈ కారణంగా కొత్తగా సైడ్రైన్ నిర్మించడంతో పాటు రహదారి పొడవు విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన సానుకూలంగా స్పందించారని సర్పంచ్ గణేశ్ తెలిపారు.

నట్టల నివారణ మందులు వేయించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు తమ మూగజీవాలకు నట్టల నివారణ మందులు వేయించాలని జడ్పీటీసీ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల మందులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పశువులకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయాలని తెలిపారు. నట్టల నివారణ మందు వేయడం వల్ల పశువుల్లో ఆరోగ్యం పెరిగి బలంగా తయారవుతాయని తెలిపారు. పునరుత్పాదక శక్తి పెరిగి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మొత్తం 1800 మూగజీవాలకు నట్టల నివారణ మందులు వేసినట్లు వైద్య అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి డా.సురేశ్, ఎంపీపీ మల్లికార్జున్, మండల పశువైద్య అదికారి డా.మురళికృష్ణ, సిబ్బంది నాగన్న, ప్రశాంత్, పురుషోత్తం, గజానంద్, పంచాయతీ సెక్రెటరీ సుమలత, నాయకులు నిసార్, వినేష్ పాల్గొన్నారు.

నక్సలైట్ పేరుతో బెదిరింపు కాల్ కలకలం

నవతెలంగాణ-నస్పూర్

నక్సలైట్ పేరుతో డబ్బులు ఇవ్వకుంటే చంపుతానంటూ బెదిరింపు కాల్ చేసిన సంఘటన సీసీసీలోని వినాయక బస్తీలో చోటుచేసుకుంది. సీసీసీ ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గుండ కాంతయ్య అనే రిటైర్డ్ సింగరేణి కార్మికుడికి బుధవారం ఉదయం నక్సలైట్లమంటూ ఫోన్ చేయగా వారి కుమారుడైన నాగరాజు ఫోన్‌లిఫ్ట్ చేయగా సుమారు రూ.30 లక్షల నుండి రూ.40 లక్షల వరకు ఇవ్వకుంటే చంపేస్తామంటూ బెదిరించాడని తెలిపారు. అలాగే ఇంటిముందు ఒక మూట కనిపించడంతో భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మూటను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. అందులో ఏయిర్ (బోమ్మ) పిస్టల్స్ ఉన్నట్లు అనుమానిస్తున్నారు. గుండ నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉర్దూ మీడియం అధ్యాపకులను నియమించాలి

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని ఉర్దూ జూనియర్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అలాగే బోథ్ మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల లైబ్రరీ మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని విన్నవించారు. అదేవిధంగా జూనియర్ కళాశాల ఉర్దూ మీడియంలో 60 మంది విద్యార్థినిలు ఉన్నప్పటికీ గత మూడు సంవత్సరాల నుంచి అధ్యాపకులు లేక విద్యార్థినులు చదువులో నష్టం వాటిల్లుతుందని అన్నారు. స్పందించిన మంత్రి త్వరలోనే అధ్యాపకులు నియమాకాన్ని భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాష, మండల అధ్యక్షుడు మున్సిఫ్, నాయకులు పాల్గొన్నారు.